Andhra Bhoomi Dt-03/05/15

# మెట్రో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

ఉప్పల్, మే 2: మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించనున్నట్లు మెట్రో రైలు ప్రాజెక్టు ఎండి ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. అధునాతనమైన టెక్నాలజీతో అద్భుతంగా నిర్మిస్తున్న మెట్రో రైలు పనులను ఎన్ని అవాంతరాలు ఎదురవుతున్నా అధిగమించి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఉప్పల్ నాగోల్ రోడ్డులో మెట్రోరైలు నిర్మాణం జరుగుతున్న విధానం, పనుల పురోగతిపై మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్ రెడ్డి, ఎల్అండ్‌టి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మెట్టుగూడ ఆలుగడ్డబాయి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, ఒలిఫెంటా బ్రిడ్జి పనులను సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఉప్పల్, మియాపూర్ ప్రాంతాలలో నిర్మించిన ప్రతి రైలు స్టేషన్‌లో రూ.2కోట్లతో బ్యూటిఫికేషన్, ఇతర సౌకర్యాలను కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైలు ప్రయాణీకులకోసం ప్రతి స్టేషన్ వద్ద వెహికిల్ పార్కింగ్, ఆటోలు లేదా బస్సులలో వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టనున్నట్లు తెలిపారు. అయితే మెట్రో ప్రాజెక్టు నిర్మాణం పనులు దసరా నాటికి పూర్తికావని, వచ్చే సంవత్సరం వరకు పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఎప్పుడు ప్రారంభిస్తారన్న విషయం తదుపరి ప్రకటిస్తామని, మెట్రో రైలు ప్రారంభమై వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపారు.



మెట్రో రైలులో ప్రయాణిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ



డిపోలో ఆగి ఉన్న మెట్రో రైళ్లు



మొక్కలు నాటుతున్న దత్తాత్రేయ



అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న మంత్రి, ఎమ్మెల్యే ప్రభాకర్

Hindi milap 01-03/05/15

# मेट्रो में युवाओं को मिलेगी प्राथमिकता : बंडारू





हैदराबाद, 2 मई-(चन्द्रभान आर.) केन्द्रीय श्रम एवं रोजगार राज्य मंत्री बंडारू दत्तात्रेय ने हैदराबाद मेट्रो रेल के कार्यों के प्रति संतोष व्यक्त करते हुए कहा कि हैदराबाद मेट्रो में रोजगार देने के लिए स्थानीय युवाओं को ही प्राथमिकता प्रदान की जायेगी।

आज यहाँ मेट्रो रेल के कार्यों का जायजा लेने के पश्चात संवाददाताओं को सम्बोधित करते हुए दत्तात्रेय ने कहा कि एचएमआर देश का पहला बड़ा प्रॉजेक्ट है, जिसे निजी व सार्वजनिक भागीदारी से चलाया गया है। इसके लिए 14,500 करोड़ रुपये खर्च कर विश्व स्तर की तकनीकी का उपयोग किया जा रहा है। उन्होंने कहा कि वे जब मंत्री थे, तो हैदराबाद मेट्रो का आरंभिक कार्य और एमएमटीएस फेज-2 का कार्य चल रहा था। मेट्रो रेल से वायु प्रदूषण को कम किया जा सकेगा। साथ ही यह नागरिकों के लिए परिवहन का सबसे उपयुक्त और सस्ता साधन रहेगा। इस पर्यावरण मैत्री प्रॉजेक्ट से स्वच्छ भारत अभियान को और अधिक मजबूती मिलेगी। मंत्री ने बताया कि एचएमआर अपने कार्मिकों के कल्याण की ओर ध्यान दे रही है। हैदराबाद को अंतर्राष्ट्रीय स्तर का दर्जा दिलवाने के लिए इस प्रकार के प्रॉजेक्टों की आवश्यकता है।

बंडारू ने आगे कहा कि तेलंगाना सरकार एचएमआर कार्यों को शीघ्र पूर्ण करने के लिए मार्ग में आने वाले भूमि अधिग्रहण के कार्य को शीघ्र पूरा करे। मेट्रो प्रॉजेक्ट शीघ्र पूरा हो और इसमें स्थानीय युवाओं को नौकरी के अधिक अवसर प्राप्त हों।

अवसर पर मलकाजगिरी सांसद मल्ला रेड्डी, उप्पल विधायक एन.वी.एस.एस. प्रभाकर, एचएमआर के प्रबंध-निदेशक एन.वी.एस. रेड्डी सहित अन्य अधिकारी उपस्थित थे।

Sakshi Dt 03/05/15

# 'మెట్రో' నిర్మాణానికి సహకరిస్తాం

ఉప్పల్: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి సహకారం అందిస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఉప్పల్‌లో మెట్రో రైలు పని తీరు, స్టేషన్ నిర్మాణం, రైళ్లను ఎంపీ మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్‌తో కలసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సాంకేతిక అంశాలను, రైలు నడిచే తీరు, టికెట్ల జారీని మెట్రో ప్రాజెక్ట్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మంత్రికి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయిన వెంటనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారని

- దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్
- కేంద్ర మంత్రి దత్తాత్రేయ

తెలిపారు. మెట్రోలో అధిక శాతం ఉద్యోగాలను స్థానికులకు కేటాయిస్తామని తెలిపారు. రైతులు భూములు త్యాగం చేయడంతోనే మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఆటంకం లేకుండా ముందుకు సాగుతుందని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి అన్నారు. మెట్రో రైల్ ప్రాజెక్ట్‌ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎన్‌వీఎస్ రెడ్డి అన్నారు. ప్రతి రెండు నిమిషాలకో సారి రైలును నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.



రైల్ క్యాబిన్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ